1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 38 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 08 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 38 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 08 February 2026 PAGES : 8 PRICE : 3/-

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు...



## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

- ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
- సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ ప్రతినిధులు
- భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- మహానంది బ్రహ్మోత్సవాలకు కూడా ముఖ్యమంత్రికి అందిన ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 07)

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు -మిగతా 2లో

# ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 07)

దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదికగా ముందడుగు పడింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవ హరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, -మిగతా 2లో

# సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు... కదిలిపోయిన పవన్ కల్యాణ్



- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జులవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 07)

"పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను -మిగతా 2లో

# చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే: షర్మిల

- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 07)

ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు.వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా -మిగతా 2లో

# ఇంత స్పష్టమైన ఆధారాలున్నా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు: అనిత



- కల్తీ నెయ్యి వ్యవహారంపై అనిత ప్రెస్ మీట్
- గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు
- హిందువుల మనోభావాలు దెబ్బతీశారంటూ ఫైర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 07)

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో భారీ కుంభకోణం జరిగిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సంచలన ఆరోపణలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. జగన్ ఐదేళ్ల పాలన 'కల్తీకి కేరాఫ్ అడ్రస్'గా నిలిచిందని, పవిత్రమైన శ్రీవారి ప్రసాదంలోకి కూడా కల్తీని తీసుకొచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు.నెయ్యిలో కల్తీ జరిగిందని చెప్పడానికి తమ వద్ద నాలుగు కీలక నివేదికలు ఉన్నాయని అనిత స్పష్టం చేశారు. 2022లోనే మైసూర్‌లోని నివేదిక నెయ్యిలో పామాయిల్ ఉన్నట్లు తేల్చిందని, కేంద్ర ప్రభుత్వ ల్యాబ్ చీణణదీ అందులో జంతువుల కొవ్వు ఉన్నట్లు నిర్ధారించిందని తెలిపారు. ఇక రిపోర్ట్ ప్రకారం అది నెయ్యే కాదని, రసాయనాల ముద్ద అని తేలిందని, సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ కూడా కల్తీని ధృవీకరించిందని అన్నారు. ఇంత స్పష్టమైన ఆధారాలున్నా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.కేవలం కొంతమందికి లబ్ధి చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా నీరుగార్చారని, రూ.254 కోట్ల ఈ స్కామ్‌లో అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిదే ప్రధాన బాధ్యత అని అనిత ఆరోపించారు. ఆయన సంతకం లేకుండా ఇది ఎలా జరిగిందని ప్రశ్నించారు. "కల్తీ జరగలేదని చెప్పడానికి -మిగతా 2లో

# ఉక్రెయిన్- రష్యా యుద్ధం.. డెడ్‌లైన్ విధించిన అమెరికా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 07)

ఉక్రెయిన్- రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా తనవంతు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుధాబీ వేదికగా ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ -మిగతా 2లో

# నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్

- నంది అవార్డులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న దుర్గేశ్
- పవన్, బాలకృష్ణ నుంచి సలహాలు తీసుకుంటామన్న మంత్రి
- రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 07)

సినిమా, టీవీ, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని... త్వరలోనే అవార్డులు ఇస్తామని తెలిపారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టీడీపీ) ఇచ్చిందని... ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని దుర్గేశ్ తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు -మిగతా 2లో



## షర్మిలారెడ్డి జిల్లా పర్యటన పై కాంగ్రెస్ సన్నాహక సమావేశం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 7)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఈ నెల 13వ తేదీన ప్రకాశం జిల్లాలో చేపట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర నిర్వహణ పై ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కొండేపి నియోజకవర్గంలో, అలాగే నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలోని మార్కాపురం నియోజకవర్గంలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సైదా తెలిపారు. ఈ సమావేశానికి ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నగర, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, విద్యార్థి, యువజన, మహిళ, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం అనంతరం రూట్ మ్యాప్ ఖరారు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మండలంలో డెంగీ కలకలం అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 7)**

మండలంలోని రాజుబంగారుపాలెం గ్రామంలో శనివారం డెంగీ కేసు బయట పడడంతో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామనికి చెందిన జగన్నాథం ఒళ్ళురమ్మ డెంగ్యూ జ్వరంతో రావటంతో బాపట్ల జిల్లా మలేరియా అధికారి వి నాగార్జున, సభ్యునిటీ ఆఫీసర్ ఎం రవి, మెడికల్ ఆఫీసర్ పి.సాయి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో పంచాయతీ, వైద్య సిబ్బంది అప్రమత్తం చేసి డెంగీ జ్వరాలతో బాధపడుతున్న వారి నివాస గృహాల వద్ద సూపర్ శానిటేషన్ నిర్వహించారు. మలాథియాన్ ద్రావణం పిచికారి చేసి మంచినీటిని క్లోరినేషన్ చేశారు. భాదితుల సమీపంలోని ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా ఉండే లార్వా ఉంటుందని వీటి వల్లే డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని వివరించారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ప్రతీ ఇంటికి వెళ్లి మలేరియా, డెంగీ వ్యాధులుపై అవగాహన కల్పించి ఫీవర్ సర్వే, దోమల లార్వా సర్వే నిర్వహించారు. అలాగే జ్వరం వచ్చిన ప్రతీ ఒక్కరికి మలేరియా, డెంగీ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ విజిటర్ ఉల్తారాణి ఆరోగ్య కార్యకర్తలు సుమలత, రోజా, విజయలక్ష్మి, వసుధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9, 11 తరగతిలో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్ష

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)**

ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-2027 విద్యా సంవత్సరానికి 9,11 తరగతిలో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్షను ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 9 కేంద్రాలలో పరీక్షను నిర్వహించడం జరిగిందని విద్యాలయ ప్రిన్సిపాల్ సి శివరామ్ తెలిపారు. శనివారం రోజున ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1:45 గంటల వరకు పరీక్ష జరిగిందని ఆయన తెలిపారు. మొత్తం అన్ని పరీక్ష కేంద్రాల్లో 9 వ తరగతి కి 930 అభ్యర్థులు దరఖాస్తు చేయగా 454 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. అదే విధంగా 11వ తరగతి కి 1261 మంది అభ్యర్థులకు గాను 631 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

### మొదటి పేజీ తరువాయి

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు...

ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు.దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

## ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది.

## ఉక్రెయిన్- రష్యా యుద్ధం.. డెడ్‌లైన్ విధించిన అమెరికా

ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని తెలిపారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు."ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరపున అంగీకారం తెలిపినట్లు చెప్పారు.

**అటు చర్చలు.. ఇటు ఆంక్షలు: ఇరాన్‌పై ట్రంప్ భిన్న వైఖరి**

దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుధాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు... కదిలిపోయిన పవన్ కల్యాణ్

చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు.పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి.ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే: షర్మిల

ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు.

మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఇంత స్పష్టమైన ఆధారాలున్నా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు: అనిత

వైసీపీ దగ్గర ఒక్కటంటే ఒక్క అధికారిక నివేదిక ఉందా? 'సాక్షి' పత్రికలో వచ్చే రాతలే మీకు రిపోర్టులా?" అని ఆమె ఎద్దేవా చేశారు.అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపి మహాపచారానికి ఒడిగట్టారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అనుమతి లేకుండా 'పరామర్శ యాత్రల' పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హోంమంత్రిగా హెచ్చరించారు. దైవద్రోహానికి పాల్పడినందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పారని అన్నారు.

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్

కూడా అవార్డులు ఇవ్వాలా? లేక మార్పులు ఏమైనా చేయాలా? అనే దానిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ నుంచి ఈ అవార్డులపై సలహాలు తీసుకుంటామని తెలిపారు. రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడించారు. నంది నాటకోత్సవాలను కూడా నిర్వహిస్తామని చెప్పారు.

## ప్రజలందరికీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం ఉండాలి

### మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 7)**



ప్రజలందరికీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మునిసిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ, అడ్వకేట్ పివిఎన్ ప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కెవి సుబ్బారావు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణ, డాక్టర్ దిలీప్ గుప్తా, వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు సముద్రాల విజయకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తులసి వెంకట శివ నారాయణ, జొన్నలగడ్డ సుధాకర్, పత్తి వెంకట నరసింహారావు, రాము, పత్తి రాఘవేంద్ర, సాయి పవన్, పద్మావతి మెడికల్ స్టోర్ దర్శి సుబ్బరాజ, పబ్బతి సత్యనారాయణ, మదళ్ళపల్లి సత్యం, పబ్బతి హజరత్ బచ్చు సురేష్ బాబు అన్నారు, శనివారం శ్రీనివాస కళ్యాణ మండపం అధినేత ప్రొద్దుటూరు కిషోర్ కుమార్ నూతన గృహప్రవేశం, శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత మహోత్సవంలో పాల్గొని స్వామివారికి అక్షింతలు,,పుష్పలు సమర్పించుకొని స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పలువురు మాట్లాడుతూ దానధర్మాలకు ప్రత్యేకంగా అనేక దేవాలయాలకు విరాళాలు సహకరిస్తూ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నటువంటి ప్రొద్దుటూరు కిషోర్ కుమార్ నూతన గృహప్రవేశంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు, వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని వారు అనుకున్న ప్రతి పనిలో విజయం సాధిస్తూ ఎంతోమంది నిరుపేదలకు చేయుత వారు ఇవ్వాలని పలువురు వారి సేవలను అభినందించారు, స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని వారు కోరారు, అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పలువురు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వడ్లపూడి నాగభూషణం దేవతి సురేంద్ర, ఆంజనేయులు, సముద్రాల సురేష్ బాబు, వేంపల్లి కిషోర్ కుమార్, సగల రాజా, చిన్ని శ్రీనివాసులు, వల్లంకొండు వీరప్రసాద్, తోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## పార్టీ పటిష్టతకు కృషి





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 7)**

పెద్దారవీడు మండలం చట్లమీట్ల, రాజంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ స్థాయి నుంచే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు వైస్సార్సీపీ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో వైస్సార్సీపీ పార్టీని మరింత బలోపేతం చేయుటకు గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని చెట్లమిట్ల, రాజంపల్లి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి ఏరువా శేషసేనా ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేనారెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, గ్రామ స్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా చెట్లమిట్ల, రాజంపల్లి లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు నిర్మాణాన్ని వివరించారు. పార్టీని మరింత పటిష్టం చేస్తూ, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

08.02.26 ఆదివారం

## ఇప్పటికైనా వైసీపీ నాయకులు బురద జల్లుడు రాజకీయాలు మానుకోవాలి

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 7)**
వైసీపీ నాయకులు ఇప్పటికైనా బురద జల్లుడు రాజకీయాలు మానుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తుంటే వైసిపి నాయకులు చూడలేక బురద జల్లుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లా ఇవ్వడంతో వైసిపి నాయకులు భరించలేకపోతున్నారన్నారు. దీంతో ఏం చేయాలో వైసిపి నాయకులకు పాలుపోవడం లేదన్నారు. మార్కాపురం జిల్లా ఆసుపత్రి తాను సాధించానని, వైసీపీ పాలనలో ఐసీయూ మూలన పడేసి తాళాలు వేశారన్నారు. దాంతో తాను తాళాలు పగలగొట్టి ఐసియుని తన సొంత నిధులతో బాగు చేయించి పనిచేయిస్తున్నానని అన్నారు. గత వైసిపి పాలనలో వచ్చిన థైరాయిడ్ మిషన్‌ను పడేశారని, అయితే దాన్ని ఇప్పుడు తిరిగి పనిచేయిస్తున్నానని తెలిపారు. మార్కాపురం జిల్లాను అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని, దానికి అందరి సహకారం కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఇబ్రహీం, శ్రీనివాసులు, జిల్లా నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యానంతరం తొలిసారి... పాలుట్ల తండాల్లో సోలార్ వెలుగులు

**సాంప్రదాయ విద్యుత్ దూరంగా ఉన్న గిరిజన తండాలకు మోక్షం**

**రూ.2.86 కోట్లతో 611 కుటుంబాలకు ఉచితంగా సోలార్ పరికరాలు**

**ఒక్కో కుటుంబానికి ఫ్యాన్లు, 5 ఎల్ఈడీ లైట్లు, మొబైల్ చార్జింగ్ సాకెట్**

**ఆఫ్ గ్రిడ్ సోలార్ గృహ విద్యుద్దీకరణ పథకం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 7)**
ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల గిరిజన తండాలు జనావాసాల నుంచి సుమారు 60 కిమీ దూరంలో ఉంటాయి. అక్కడి గిరిజనులను చేరుకోవాలంటే నల్లమల్ల అడవుల్లో 3 గంటలు ప్రయాణం చేయాల్సిందే. దశాబ్దాల తరబడి వారు కనీసం సాంప్రదాయ విద్యుత్ కు కూడా నోచుకోలేదు. అక్కడక్కడా కనిపించే సోలార్ విద్యుత్ వెలుగులతో.. అరకొర వసతులతో అక్కడి ప్రజలు జీవనం గడిపేవారు. ఆ గిరిజన తండాల్లో వెలుగులు నింపాలనే ఓ వ్యక్తి తాపత్రయం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను కదిలించింది. గతంలో యర్రగొండపాలె నియోజకవర్గం పర్యటనకు వచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దృష్టికి ఆ వ్యక్తి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి... గిరిజనుల విద్యుత్ లేమి విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మంచి పనులను ప్రోత్సహించడంలో ముందుండే సీఎం... ఆఫ్ గ్రిడ్ సోలార్ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

దీనితో పాలుట్ల గిరిజన తండాల్లోని సుమారు 611 కుటుంబాలలో సోలార్ వెలుగులు నింపాయి. సుమారు రూ.2.86 కోట్ల వ్యయంతో ప్రతీ ఇంటికి ఒక ఫ్యాను, 5 ఎల్ఈడీ లైట్లు, మొబైల్ ఫోన్ చార్జింగ్ సాకెట్ ను మంత్రి గొట్టిపాటి తండా వాసులకు శుక్రవారం రాత్రి అందజేశారు. (తరువాయి 4లో...)





# నేడు ఉగ్ర జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 7)**
ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. టీడీపీ శ్రేణులతో పాటు కనిగిరి అభివృద్ధి ఆకాంక్షించే వారు ఉగ్ర జన్మదిన వేడుకలను ఊరూరా నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులను కొందరు నాయకులు సమకూర్చనున్నట్లు సమాచారం. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు ఊరూరా ఉగ్ర జన్మదిన వేడుకలు జరపనున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు.

# మీకు నేనున్నా ఏ సమస్య వచ్చినా నాతో చెప్పండి...

**అన్ని పరిష్కరిస్తా**

**మీకు అవసరమైనవన్నీ సమకూర్చే బాధ్యత నాది**

**కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)**
మీకు నేనున్నాను...ఏ సమస్య వచ్చినా నాతో చెప్పండి... అన్ని పరిష్కరిస్తాను. మీకు అవసరమైనవన్నీ సమకూర్చే బాధ్యత నాది అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ భరోసా ఇచ్చారు. కరోనా వల్ల తల్లిదండ్రులను కోల్పోయి పీఎం కేర్ పథకం లబ్ధిదారులైన ఆరుగురు అనాథ పిల్లలతో హైబ్రిడ్ మోడ్ లో కలెక్టర్ శనివారం ముఖాముఖిగా మాట్లాడారు. మీ చదువుకు ఏది అవసరమో, వాటన్నిటిపై సంక్షిప్త పరిచయ వివరాలను సిద్ధం చేసి ఇస్తే బాపట్ల సేవా సేతు ద్వారా మీకు సమకూరుస్తానని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు చెందిన లబ్ధిదారులైన ఆరుగురు పిల్లలు తిరుపతి, నంద్యాల, తెనాలి ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్నట్లు వివరించారు. చదువుకోడానికి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అంటూ సాహితిదాస్, సాయికుమార్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. తల్లిదండ్రులు లేరని చింతించవద్దు. మీకు ఏది అవసరమో ధైర్యంగా నాతో చెప్పండి. మీకు వాటిని అందజేస్తాను. బాగా చదువుకోండి మీకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని వారిలో స్ఫూర్తినింపారు. కష్టపడి చదువుకోండి, ఏ పరిస్థితులు ఎదురైనా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వారిలో మానసికస్థైర్యం నింపారు. స్టడీ మెటీరియల్, పుస్తకాలు, కంప్యూటర్, లాప్ టాప్, దుస్తులు వంటివి అవసరాలు ఉంటే వారి నుంచి వివరాలు సేకరించి మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి పంపాలన్నారు. మీకు త్వరలోనే అన్నిటిని సమకూరుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధామాధవి, డిసిపిఓ పురుషోత్తం, ఐసిపిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి**



**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 7)**
భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి పేర్కొన్నారు. శనివారం సింగరాయకొండ మండలంలోని శానంపూడి గ్రామంలో మీ భూమి – మీ హక్కు కార్యక్రమం, స్వర్ణ గ్రామం కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 274 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ఈ రోజు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కువ శాతం మంది ప్రజలు రెవిన్యూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రెవెన్యూ క్లినిక్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను తీర్చటానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకి ఇచ్చే ఇళ్ల స్థలాల హద్దు రాళ్ళ మీద కూడా వాళ్ల ఫోటోలు , పేర్లు వేసుకుని కోట్ల ప్రజా ధనం వృథా చేసిందని ఆయన తెలిపారు. ప్రజల పట్టాదారు పాసు పుస్తకాల మీద కూడా వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రాజ ముద్రతో నూతన పట్టా దారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కూడిన సబ్ కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. రెవిన్యూ కి సంబంధించి తప్పులను కూడా సరి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో కొండపి నియోజకవర్గంలో కూడా రెవెన్యూ క్లినిక్ పెడతామని తెలిపారు. రానున్న రెండు మూడు నెలల్లో కొత్త పెన్షన్లు ఇస్తామన్నారు. ఈ గ్రామంలో త్వరలో 400 కెవి సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనీ ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల వరకు ప్రైవేట్ హాస్పిటల్‌లో కూడా వైద్య సదుపాయం ఉచితంగా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఉగాది నుండి కొత్త ఇల్లు మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ, దీపం -2 పథకం, ఉచిత బస్సు, తల్లికి వందనం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రతి కుటుంబంలో ఉద్యోగస్తుడు ఉండాలని లేక పారిశ్రామిక వేత్తలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని. ఆయన అన్నారు. మారిటైమ్ బోర్డు చైర్మెన్ శ్రీ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, గత ప్రభుత్వ తప్పిదాలని పరిస్కరించుకుంటూ ప్రజలకి మేలుచేసేలా ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలకి ఇబ్బంది కలిగించే (తరువాయి 4లో...)

## 10న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రజావేదిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద మండలంలో 22- 11 -2025 నుండి 09-01 -2026 వరకు గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీ గురించి ఈ నెల 10వ తేదీన ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ బి సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో జరిగిన 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, సర్ఫ్ పెన్షన్ల పైన సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజావేదిక ఉపాధి హామీ పథక కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేశామన్నారు. కావున ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## 14న దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి జరపండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

ఈనెల 14న భారతదేశ దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వాన్ని మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి తెలియజేశారు. స్వాతంత్రయం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య సేవలందించారన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలను తీసుకొని వచ్చారు. ఆంధ్రప్రదేశ్లో వృద్ధులకు మొట్ట మొదటిసారి పెన్షన్ తెచ్చిన. సంజీవయ్య. పేదలకు భూములు దక్కేల భూ సంస్కరణలు, అమలు చేసి సామాజిక న్యాయా నికి చిరునామాగా నిలిచిన సంజీవయ్య. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కేంద్ర మంత్రిగా సుదీర్ఘకాలం కొనసాగాడు అని అన్నారు. నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా సంజీవయ్య పాలన స్ఫూర్తిదాయకమైనది. దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రం ఆధ్వర్యంలో దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వేడుకలు జరుపుతున్నామని మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి తెలిపారు.

## మండలంలో అక్షర ఆంధ్ర కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 7)

అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దారవీడు గ్రామపంచాయతీ నందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు ఎంపీడీవో ఎస్ జాన్ సుందరం పాల్గొని అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా చదువు ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారేందుకు కృషి చేయాలని, అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, కృపమ్మ, వెలుగు సిబ్బంది, మరియు స్థానికులు పాల్గొన్నారు. అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ, నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పే విధంగా కార్యాచరణ రూపొందించబడింది.

## ఎమ్మెల్యే తాటిపర్తికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 7)

హైదరాబాదులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, సతీమణి భాగ్యసీమ చౌదరి ల వివాహ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఐటి వింగ్ అధ్యక్షులు దుద్యాల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ళ కృష్ణారెడ్డి, ఐదు మండలాల ఐటి వింగ్ అధ్యక్షులు, ఐటి వింగ్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేకు బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశ స్వాతంత్ర్యానంతరం తొలిసారి... పాలుట్ల తండాల్లో సోలార్ వెలుగులు

**మూడు గంటల ప్రయాణించి.... ఆతిథ్యాన్ని స్వీకరించి...**

రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ఆరు గిరిజన తండా గ్రామాలను చేరుకోవడానికి మంత్రి గొట్టిపాటి, ఆయన బృందం మూడు గంటలు ప్రయాణించారు. అక్కడి చేరుకున్న మంత్రి బృందానికి గిరిజనులు వారి సంస్కృతీ, సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. సోలార్ బ్యాటరీ స్టోరేజ్ వసతి కల్పించిన పలు ఇళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సందర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు వారి పిల్లల చదువులు, జీవన విధానం గురించి వారి మాటల్లోనే విన్నారు. గిరిజనులతో మమేకమై వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎన్నికల సమయంలో మినహా కనీసం తండాల వైపు ఎవరూ చూడని పరిస్థితుల్లో మంత్రి గొట్టిపాటి చర్యలకు చెంచు గూడేలకు చెందిన గిరిజనులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గిరిజనులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా....**

ఆఫ్ గ్రిడ్ సోలార్ గృహ విద్యుద్దీకరణ పథకం ప్రారంభించి ఫ్యాన్లు, లైట్లు, మొబైల్ చార్జింగ్ సాకెట్ ను లబ్ధిదారులకు అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఇందులో భాగంగానే పాలుట్ల తండాలలోని 611 కుటుంబాలకు సోలార్



బ్యాటరీ స్టోరేజ్ సౌకర్యం కల్పించామని అన్నారు. రాత్రి అయితే చీకట్లు నిండే ఈ గిరిజన తండాల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపిందన్నారు. పాలుట్లకు వచ్చే సమయంలో రోడ్డు బాగా లేదని తమకు ప్రయాణానికి మూడు గంటలు పట్టిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఈ ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటంతో రోడ్డు వేయడానికి ఉన్న అవకాశాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న కొందరు రైతులు బావుల నుంచి డీజిల్ ఇంజన్ల ద్వారా పొలాలకు నీటి సరఫరా చేసుకుంటుండటంతో ఎక్కువ ఖర్చు



అవుతోందని, అలాంటి వారికి సోలార్ ద్వారానే మోటార్లు పని చేసేలా ఉండే అవకాశాలని పరిశీలించాలని మంత్రి గొట్టిపాటికి విజ్ఞప్తి చేశారు. తండాల్లో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయాలని తండా వాసులు అడిగినట్లు పేర్కొన్నారు. వీటన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏ విధంగా మంచి చేయాలో ఆలోచిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అదే విధంగా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ ఎరిక్షన్ బాబు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో పాటు పలువురు కూటమి నేతలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహిస్తాం

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఫిబ్రవరి 7)

ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ఫెస్టివల్ ను ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం ఒంగోలు కలెక్టరేట్‌లో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపి టూరిజం డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలతో ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో బీచ్ టూరిజంలో పాకల బీచ్ ప్రసిద్ది గాంచిందన్నారు. రాష్ట్రంలో ప్రసిద్ది చెందిన బీచ్‌లలో పాకల బీచ్ ఒకటని, గతంలో ఈ పాకల బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా సందర్శకులకు ఆహ్లాదం వివిధ రకాల సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షోతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను, ఫుడ్ కోర్టులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 8వ తేదీన పాకల బీచ్ నందు బీచ్ క్లీనింగ్ కార్యక్రమం తో పాటు ఎవి రిలీజ్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కూడా పాల్గొంటారు. అలాగే 9వ తేదీన ఒంగోలులో ఒంగోలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కర్టన్ రైజర్ కార్యక్రమం, 10వ తేదీన కందుకూరు, కనిగిరి, పొదిలిలలో 2 కే రన్ కార్యక్రమం, 14వ తేదీన బీచ్ ఫెస్టివల్ ను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ కు ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ బీచ్ ఫెస్టివల్‌కు సుమారు లక్ష మంది సందర్శకులు వచ్చే అవకాసం ఉందని, సందర్శకులు సౌకర్యం కోసం అన్నీ డిపోల నుండి బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం







విదంగా ఉందని మన ప్రభుత్వం వచ్చాక వెంటనే దాన్ని రద్దు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రెవెన్యూ శాఖ లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. పెన్షన్లు కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా 34 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ నెల 14, 15 తేదీలలో పాకల బీచ్ లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు కుటుంబంతో హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్, ఎంపిడివో, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ బిర్యానీ రెస్టారెంట్ బేకరీలో ఫుడ్ కంట్రోలర్ తనిఖీలు

### ఎక్స్పైరీ అయిన ఫుడ్ ఐటమ్స్ సీజ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

ఒంగోలులోని ఇస్మాయిల్ బేకరీలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శనివారం తనిఖీలు నిర్వహించారు. నగరంలోని ఫుడ్ కంట్రోల్ పరిధిలోని 10 టీముల అధికారులు హోటల్లు, రెస్టారెంట్లు, బేకరీలలో తనిఖీలు నిర్వహించారు. ఎక్స్పైరీ అయిన బేకరీ ఐటమ్ లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వేణుగోపాల్ మాట్లాడుతూ రెగ్యులర్ తనిఖీలలో భాగంగా తాము ఇస్మాయిల్ గ్రూపు సంస్థలపై తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. కొన్ని తయారీ తేదీల లేబుళ్ల లేని ఫుడ్ తో పాటుగా, ఎక్స్పైరీ అయినా ఫుడ్ ని కూడా సీజ్ చేయటం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమన్నారు. త్వరలో పట్టణంలోని ఇతర హోటల్స్, రెస్టారెంట్లో పైన కూడా దాడులు నిర్వహించనున్నట్లు తెలిపారు.










# ఉత్సాహంగా రెండో రోజు క్విస్ ఫెస్ట్
# వందలాదిగా తరలివచ్చిన విద్యార్థులు

## థీమ్ ఎక్స్‌పో, ప్రాజెక్ట్ ఎక్స్ పోకి భారీ స్పందన
## జాతీయస్థాయి యూనివర్సిటీల నుంచి విద్యార్థులు








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)**
ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి క్విస్ ఫెస్ట్ 2026 రెండో రోజూ ఉత్సాహంగా సాగింది. వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన విద్యార్థులు, క్విస్ విద్యార్థులతో కళాశాల ప్రాంగణం కళకళాదింది. థీమ్ ఎక్స్ పో, ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్ ఫన్ ఈవెంట్స్, క్విజ్ తదితర పోటీలకు విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. టెక్ ఫన్ - 59 బ్యాచ్ లు, థీమ్ ఎక్స్ పో - 53 బ్యాచ్ లు, గ్రూప్ డిస్కషన్ - 36 మంది విద్యార్థులు, ప్రాజెక్ట్ ఎక్స్ పో - 103 బ్యాచ్ లు, పోస్టర్ ప్రజంటేషన్ - 81 బ్యాచ్ లు, పేపర్ ప్రజంటేషన్ - 107 బ్యాచ్ లు, క్విజ్ - 32 బ్యాచ్ లు పాల్గొన్నట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. ఫొటో కంటెస్ట్, డ్రాయింగ్, పెయింటింగ్ కాంపిటీషన్లకు సైతం అద్భుతమైన స్పందన వచ్చింది. దాంతో పాటుగా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. వివిధ కళాశాలల నుంచి వచ్చిన ప్లేయర్స్ పోటాపోటీగ స్పోర్ట్స్ లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన స్పెషల్ ఫ్యాషన్ షో, విద్యార్థుల మ్యూజిక్ బ్యాండ్ పర్ఫామెన్స్, స్పెషల్ పర్ఫామెన్స్ లు అదరహో అనిపించాయి. దాంతో పాటుగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లు అందరినీ ఎంతగానో అలరించాయి. ఇక నేడు ఆదివారం సింగర్ రమ్య బెహరాతో గ్రాండ్ మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ సమీర్ కుమార్, కో - కన్వీనర్ డాక్టర్ గమిడి లక్ష్మీ వర ప్రసాద్, డాక్టర్ అరుణ్ నంబి, తదితరులు పాల్గొన్నారు.

# నో బ్యాగ్ డే ను తప్పనిసరిగా అమలు చేయాలి




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)**
నో బ్యాగ్ డేను తప్పనిసరిగా అమలు చేయాలని డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ తెలిపారు. అకడమిక్ మానిటరింగ్‌లో భాగంగా శనివారం జిల్లా పరిశీలకులు, డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ ఆత్మకూరు (హెచ్ పి) పాఠశాలను శనివారం సందర్శించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే ను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు ఆనందకరమైన అభ్యసనానుభవం, కోకరికులర్ యాక్టివిటీస్ ద్వారా బోధించాలని సూచించారు. మానిటరింగ్‌లో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులను హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను టీచర్ హ్యాండ్ బుక్స్, స్టూడెంట్ అసెస్మెంట్ బుక్ లను తనిఖీ చేయడం జరిగింది. హెచ్‌పిసి లోని వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయవలసిందిగా ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థుల సామర్థ్యాలను జిఎఫ్ఎల్ కార్యక్రమం వాటికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. మండలంలోని ప్రతి పాఠశాలలో జిఎఫ్ఎల్ 75-డే యాక్షన్ ప్లాన్లు, పదవ తరగతి వంద రోజుల యాక్షన్ ప్లాన్లు కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థుల జిఎస్ఎల్ఎన్ పురోగతి పరిశీలించారు. మార్చి 15 నాటికి అందరిని స్కై లెవెల్ కి తీసుకువచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జిఎఫ్ఎల్ఎన్ పై ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.



# వికసిత్తు భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలి

### కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)**
ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి విశ్వవిద్యాలయ రిజిస్టర్ హరిబాబు గారి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్ నందు ప్రధానమంత్రి మోడీ మంత్రా కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు భాగస్వామ్యలు అయ్యారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ భారతదేశంలోని విద్యార్థిని విద్యార్థులు దేశ చరిత్రను అవగాహన చేసుకోవాలని స్త్రీ సాధికారతను సాధించుకోవాలని విద్యార్థులు ప్రొఫెషనల్ స్కూల్స్ లోను లైఫ్ స్కిల్స్ లోనూ ప్రాధాన్యతను పెంపొందించుకోవాలని స్ట్రాంగ్ కమ్యూనికేషన్స్ అలవర్చుకోవాలని రియల్ కాన్ఫిడెన్సు విద్యార్థులు నేర్చుకోవాలని టైం మేనేజ్మెంట్ వేద కాలం నాటి మ్యాథమెటిక్స్ ను నేర్చుకోవాలని ఆటలలో వ్యక్తిగత పోటీలు పెంపొందించుకోవాలని రైట్ డైరెక్షన్లో జరుగుతున్న పరీక్షల్లో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని బిగ్ డ్రీమ్స్ కనాలని కలలను సహకారం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలని దీనితో పాటు టెక్నాలజీని నేర్చుకోవాలని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వికసిత్ భారత్ 2047 నాటికి విద్యార్థిని విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నిర్దేశించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు ఈ కార్యక్రమా నిర్వహణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ గారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.



# సైబర్ నేరాలు అవగాహన




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 7)**
మండలంలోని కే అగ్రహారం సెంటర్లో శనివారం ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలకు ప్రధాన కారణం అత్యాశనని, తక్కువ సమయంలో ఎక్కువ లాభాల ఆశతోనే చాలామంది మోసపోతున్నారని తెలిపారు. యువత మహిళలు వ్యక్తిగత సమాచారం ఎవరికి ఇవ్వకూడదని అవసరం లేని సామాజిక మాన్యమాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. అపరిచితులు పంపించే లింకులు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయొద్దని తెలిపారు. బ్యాంకు ఖాతా ఓటిపి వివరాలు ఎవరికి చెప్పవద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల భూములకు రక్షణ కల్పించాలి






**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 7)**
పేదల భూముల రక్షణ కల్పించేందుకు టాస్కోర్స్ ఏర్పాటు చేయడంతోపాటు వారి భూములను ఆన్లైన్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం పట ్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాలలో నిర్వహించిన భూ సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ఆధునిక వర్గం ల్యాండ్ గ్రాబింగ్ ముఠాలుగా తయారై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర భూములను కబ్జా చేస్తున్న వారిపై పీడియాక్ట్ కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూభూమి, ఉపాధి పనులకు గ్రామీణ నిరుపేదలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పనులు కల్పించే వరకు ప్రభుత్వాలను నిలిపివేయాలని కోరారు. గ్రామీణ పేదల రక్షణ సంక్షేమ పథకాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమలో పీఎఈఎం జిల్లా కమిటి సభ్యులు చాంద్బాష కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# సేనా మెడల్ అవార్డు అందుకున్న బద్వేల్ వాసి రాజేష్

### ఇండియన్ ఆర్మీ చేతుల మీదుగా సేన మెడల్ అవార్డు అందుకున్న బద్వేల్ వాసి రాజేష్





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 7)**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధి వెంకటయ్య నగర్ లో నివాసం ఉండే కొక్కు రాజేష్ దేశ రక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తున్నారు,సియాచిన్ గ్లేసియర్‌లో తన ప్రాణాలకి తెగించి తన తోటి జవాన్‌ను కాపాడటం జరిగింది. ఇందుకు గాను సుబేదార్ కొక్కు రాజేష్ కి ఇండియన్ ఆర్మీ చాల గౌరవ ప్రద మైన గ్యాలంట్రీ అవార్డు ఇవ్వడం జరిగింది. అవార్డు అందుకున్న రాజేష్ ను బద్వేల్ పట్టణంలోని పలువురు నాయకులు, అధికారులు, మరియు బద్వేల్ ప్రాంత ప్రజలు వారి సేవలను అభినందించారు భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని వారి సేవలను ప్రశంసించారు.

# చీరాలలో ఆగని అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా అక్రమ మైనింగ్ పై ప్రభుత్వానికి ఫిర్యాదులు

## మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త తనిఖీ అసైన్డ్ భూములలో అక్రమ తవ్వకాలు



(షణ్ముఖ వెలుగు, చీరాల, ఫిబ్రవరి 7)
మైనింగ్ శాఖ అధికారుల తనిఖీల సమయంలో ఇసుక దందా నిర్వాహకుల నుండి బెదిరింపుల నేపథ్యంలో చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీ బోయినవారిపాలెం గ్రామంలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని జిల్లా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఎన్. నాగార్జున రెడ్డి నమోదు చేసిన ఫిర్యాదులు 202601071724, దీు202601071722, దీు2026020210793 విషయమై ఫిర్యాదుదారుని సమక్షంలో తనిఖీలు నిర్వహించారు. భూగర్భ, గనులు, రెవిన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో శనివారం ఉదయం చీరాల మండలం ఈపురుపాలెం రెవిన్యూ గ్రామం బోయినవారిపాలెం పరిధిలో చట్ట విరుద్ధంగా జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాలను సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జనవరి 21వ తేదీన తనిఖీలు సందర్భంగా స్థానిక రౌడీషీటర్ దేవర కృష్ణ అలియాస్ అబ్బన్న అధికారులను, ఫిర్యాదుదారులను చంపుతామని బెదిరింపులకు పాల్పడిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో రెండవసారి పోలీసు రక్షణతో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో అక్రమ తవ్వకాలు జరగనప్పటికీ, ఇప్పటివరకు తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు గుర్తించారు. జనవరి 21వ తేదీన ఆకస్మిక తనిఖీ సమయంలో జరిగిన తవ్వకాలను మించి అక్రమ తవ్వకాలు కొనసాగించినట్లు అధికారులు గుర్తించారు. తవ్వకాలు జరిపిన ప్రదేశాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు రెవెన్యూ రికార్డుల పరిశీలన అనంతరం ఈపురుపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నంబర్ 50/3 గా గుర్తించారు. వెబ్ ల్యాండ్ అడంగల్ నందు పూర్తి విస్తీర్ణం రెండు ఎకరముల 59 సెంట్లుగా నమోదై, ఖాతా నెంబర్ 680 నందు చిత్తూరు శ్రీధర్ (తండ్రి ప్రసాదరావు) పేరున ప్రభుత్వ అసైన్ భూమిగా అధికారులు గుర్తించారు.



### తనిఖీలు తర్వాత కూడా కొనసాగిన తవ్వకాలు...

తవ్వకాలు జరిగిన ప్రదేశమును రెవెన్యూ అధికారులు, విలేజ్ సర్వేయర్ కొలతలు వేసి 67 సెంట్లు విస్తీర్ణంలో ఒకటిన్నర మీటర్ లోతు తవ్వకాలు జరిగినట్లుగా గుర్తించి ఈ ప్రదేశం నుండి తరలించబడిన ఇసుక,మట్టి పరిమాణము అంచనా వేయగా 4097 క్యూబిక్ మీటర్లుగా నిర్ధారించారు. సదరు తవ్వకాలకు చిత్తూరు శ్రీధర్ ను బాధ్యునిగా గుర్తించిన మైనింగ్ అధికారులు తదుపరి చర్యలకు సిఫార్సు చేస్తూ పంచనామా నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పించనున్నట్లు జిల్లా మైనింగ్ శాఖ రాయల్టీ ఇన్స్పెక్టర్ కె.రాజేంద్రప్రసాద్ మీడియాకు తెలిపారు. ఈ ఉమ్మడి తనిఖీలలో మైనింగ్ శాఖ నుండి అసిస్టెంట్ జియాలజిస్ట్ పి ఫణిరాజ్ కుమార్ సింహ, సర్వేయర్ కె నాగలక్ష్మి, రెవిన్యూశాఖ నుండి రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ శేఖర్, వీఆర్వో విజయ నాగేశ్వరరావు, విలేజ్ సర్వేయర్ కె గోపికృష్ణ, పోలీసు శాఖ నుండి ఎంవి రామరాజు, జి అనిత, ఫిర్యాదుదారుడు ఎన్ నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పోలీస్, రెవిన్యూ, పంచాయితీరాజ్ శాఖల అధికారుల అవినీతి కారణంగా ఇసుక మట్టి తవ్వకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి.



# సైబర్ నేరాల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)
మండల కేంద్రమైన ఉలవపాడు వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయంలో శనివారం కందుకూరు డిఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, ఉలవపాడు ఎస్ఐ జి సుబ్బారావు వివోఏలకు క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత, మహిళలపై జరిగే నేరాలు, వాటి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం, సిబ్బంది, మహిళలు సుమారు 100 మంది పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన పెంపొందించాలి







(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 7)
సృజనాత్మకత అనేది ఒక విలువైన నైపుణ్యం అని విద్యార్థులకు చిన్నతనంలోనే దీనిని పెంపొందించాలని ఇది వారి కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడానికి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఉపయోగకరంగా వుంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నగంజాం జేడ్పి హైస్కూలు నందు నిర్వహించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ న్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరు నుండి తొమ్మిది తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వినూత్న నమూనాలను,రంగురంగుల థీమ్ లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, శాస్త్రీయ స్వభావాన్ని ప్రోత్సహించాటనికి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్లు ప్రభావతి, వాణి, ఉపాధ్యాయులు కుమార్ , నరసింహారావు, నాగేశ్వరరావు, కృష్ణారావు, తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.
. బోర్డు అధికారులు ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

# పొగాకు బ్యారన్ దగ్ధం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 7)
మండలంలోని మంగపతివారి పాలెంలో మన్నెం స్రవంతికి చెందిన పొగాకు బ్యారన్ శనివారం దగ్ధమై సుమారు రూ.7 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పొగాకు కర్రలు జారీ మొద్దు గొట్టంపై పడటంతో మంటలు వ్యాపించి దగ్ధమైనట్టు బాధితురాలు తెలిపారు. కందుకూరు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు

# ఈ నెల 9న జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**నడవలేని వారిని, మంచాలకు పరిమితం అయ్య అనారోగ్యంతో ఉన్న వారిని ఎవ్వరు కూడా పి జి ఆర్ ఎస్ కు తీసుకురాకండి**

**పిజిఆర్ఎస్‌కు ద్విచక్ర వాహనాల పై వచ్చే వారు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలి**

**అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పిజిఆర్ఎస్ కు హాజరు కావాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోదకుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, అనారోగ్యంతో ఉన్నవారిని,నడవలేని వారిని, మంచాలకు కు పరిమిత అయ్యని వారిని ఎవ్వరూ కూడా పిజిఆర్ఎస్‌కు తీసుకురావద్దని,అలాంటి వారికి సంబంధించిన సమస్యలు ఉంటే వారి తరుపున వారు వచ్చి అర్జీలను అందజేయవచ్చునన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి జిల్లా కలెక్టరేట్ కు పిజిఆర్ ఎస్ లో సమస్యల అర్జీలు అందజేయాడానికి ద్విచక్ర వాహనం పై వచ్చే వారు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలన్నారు. జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్‌లో, మండల తహశీల్దార్లు కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సమస్య ఏదైనా నేరుగా కలవండి మార్కాపురం రూరల్ ఎస్ఐ వి వేమన




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 7)
సమస్య ఏదైనా తనను నేరుగా కలవచ్చని మార్కాపురం రూరల్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వి వేమన అన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలిసి పరిష్కరించుకోవచ్చున్నారు. మార్కాపురం జిల్లా కేంద్రం కావడంతో పట్టణంలో ట్రాఫిక్, శాంతి భద్రతల రక్షణ కూడా తన వంతు బాధ్యత అన్నారు. అనంతరం స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్కానింగ్ సెంటర్లను వైద్యాధికారులు నిరంతరం తనిఖీలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)
లింగ నిర్ధారణ పరీక్షలను నియంత్రించడానికి స్కానింగ్ సెంటర్లను వైద్యాధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. లింగ నిర్ధారణ నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నూతనంగా స్కానింగ్ సెంటర్ల ఏర్పాటు, ఆధునికరించిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిపిఎన్‌డిటి చట్ట ప్రకారము లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని అన్ని స్కాన్ సెంటర్లను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కాన్ సెంటర్ యాజమాన్యం తప్పనిసరిగా పిసిపిఎన్‌డిటి నిబంధనలు అనుసరించాలన్నారు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సోమలనాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ మనోజ్, డాక్టర్ లలిత రాజేశ్వరి, డాక్టర్ మౌనిక, డాక్టర్ బ్రహ్మం, డ్రగ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డెమో బి మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జిల్లాలో జాగ్రత్తగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)
ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 డిశంబర్ నుండి జిల్లా జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఖఫీ) జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం బాపట్ల మండల పరిధిలోని అప్పికట్ల గ్రామ పంచాయతీ నందు జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారోని జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 డిశంబర్ నుండి జిల్లా జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఎలాంటి పొరపాట్లు కు తవ్వులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలోని మొత్తం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన గ్రామ పరిధిలోని ప్రతి ఇంటింటికి వెళ్ల సర్వే నిర్వహిస్తున్నారని ఆదేశాలు జారీచేయడం జరిగిందని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంబంధించిన ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, వివరాలను ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమాచారం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతోపాటు యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అత్తికట్ల గ్రామ నందు జరుగుతున్న యూనిఫైడ్ సర్వే లో బాగంగా కె.పూర్ణచంద్ర రావు కుటుంబాన్ని సచివాలయ సిబ్బందితో కలసి కలెక్టర్ సర్వేకి సంబంధించి మీ ఎంత పొలం ఉంది,మీకు సంవత్సరం ఆదాయం ఎంత వస్తుంది,మీకు రేషన్ కార్డు ఉందా,మీ పిల్లలు ఏమి చదువుకున్నారు,మీరు డ్వాక్రా సంఘంలో ఉన్నారు, మీకు ప్రభుత్వము నుండి ఏమి ఏమి పథకాలు అందుతున్నాయి. ఇంకా ప్రభుత్వం నుండి మీకు ఏమైనా సహాయం అవసరముందా అని ఆ కుటుంబంకు చెందిన మహిళను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా, ఎంపిడిఓ బాబురావు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర ముందస్తు జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 7)
మండలంలోని నల్లగండ్ల గ్రామపంచాయతీలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ముందస్తుగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగండ్ల స్కూల్ నందు చిన్నపిల్లలకి వాటర్ బాటిల్స్, ప్యాడ్స్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాలపాటి మనోహర్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకట్‌రెడ్డి, సొసైటీ సింగల్ విండో డైరెక్టర్ వేసపోగు రాజేష్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షులు యేండ్లురి అశోక్, బూత్ కో కన్వీనర్ వేశపోగు సుకుమాం, బలసాని యేసేబు, వేసపోగు జీవయ్య, ప్రవీణ్, విజయ్, కిషోర్, జగన్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంగ్లీషులో ప్రతిభావంతులగా సాధించిన బద్వేల్ లోని నేతాజీ స్కూల్ విద్యార్థి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 7)
22న ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో విద్యార్థులు తమ సత్తా చాటి ప్రతిభావంతులుగా నిలిచారని పరీక్ష సంచాలకుడు డాక్టర్ అనిల్ కుమార్ దివేది అన్నారు. హైదరాబాదులోని సంస్థ కార్యాలయంలో ఆయన నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఫలితాలను విడుదల చేశారు విజేతల వివరాలను ఆయన వెల్లడించారు. జనవరి 21వ తేదీన నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ను తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో నిర్వహించిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. ఫలితాలు విడుదలతో పాటు పాఠశాలల వారీగా ఫలితాలను కూడా ఈ రోజే పంపుతామన్నారు. ఈ సందర్భంగా కడప జిల్లాలోని బద్వేల్ పట్టణంలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ కుమారి అనుమల విజయలక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలలో నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న ఎం యోగిత పోటీలో స్టేట్ సెకండ్ స్థానాన్ని సాధించి స్కూల్ ప్రతిష్టకు గౌరవాన్ని పెంచిందన్నారు. ఈ అవకాశంలో విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులను, ఉపాధ్యాయులందరినీ అభినందిస్తున్నానని తెలిపారు.

# ఊరి బడిని కాపాడుకుందాం

## యుటియఫ్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 7)
కనిగిరి యుటీయఫ్ కార్యాలయం లో జిల్లా కార్యదర్శి టీ రమణారెడ్డి అధ్యక్షతన "ఊరిబడిని కాపాడుకుందాం" అని యు టి యఫ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కనిగిరి, పేద చెర్లోపల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల మండలాల కార్యకర్తలు తో సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచడమే లక్ష్యంగా 4 దశల్లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి, బడి ఈడు పిల్లలను గుర్తించాలని, ప్రభుత్వ బడుల ప్రాధాన్యత ను తల్లితండ్రులు కు వివరించాలని, ప్రజా సంఘాలు, విద్యాకమిటి ల సహకారంతో పిల్లలను బడిలో చేర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ వీరారెడ్డి మాట్లాడుచూ పి ఆర్ సి కమిటీ వెయ్యాలని, 29% ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏలు ప్రకటించాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని, మెమో 57 ప్రకారం 2003 డి యస్ సి వారికీ పాత పెన్షన్ వర్తింపచెయ్యాలని, మెడికల్ రియింబర్స్మెంట్, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్ల సాధనకు ఉద్యమం చెయ్యాలని నిర్ణయించినట్లు చెప్పారు. సహా అధ్యక్షురాలు ఉమా మహేశ్వరీ మాట్లాడుచూ ఫిబ్రవరి 17 లోపు ప్రభుత్వం లో స్పందన లేకపోతె 17 న ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పోతులురయ్య, సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, వి మాలకొండారెడ్డి, కే కృష్ణ మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ యం రాము, కుటుంబసంక్షేమ డైరెక్టర్ బి రుషేంద్రాకుమార్, షేక్ జిలాని, 4 మండలాల భాద్యులు కోటిరెడ్డి, నరసింహం, రమేష్, ఏసుబాబు, నాగార్జునరెడ్డి, బ్రహ్మయ్య, వై వి రమణారెడ్డి, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.




# కరేడు పెద్దపల్లిపాలెంలో వ్య.కా.స ఆధ్వర్యంలో కరపత్రప్రచారం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)
ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రికసమ్మెకు మద్దతుగా ఉలవపాడు మండలం కరేడు పెద్దపల్లి పాలెంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం నిర్వహించడం జరిగింది. శివ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, కొత్త గా పెట్టిన విబిజీ రాంజీ స్కీం ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కష్టజీవులంతా సమ్మె లో పాల్గొనాలని కోరారు. ఈ కరపత్రాల ప్రచార కార్యక్రమంలో ఏ.పీవ్యవసాయ కార్మిక సంఘం ఉలవపాడు మండల సహాయ కార్యదర్శి గొల్లపోతు శివకుమార్, రాసాని వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, చిరంజీవి, సరోజనమ్మ, జాలమ్మ, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్




(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఫిబ్రవరి 7)
బంగారం చోరీ కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని బండపాలెం గ్రామంలో ఏనుగంటి వెంగమ్మ ఇంట్లో జరిగిన దొంగతనానికి సంబంధించి పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇచ్చారన్నారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కనిగిరి సిఐ యు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ కోటయ్యలు ప్రత్యేక దర్యాప్తులో చేపట్టారు. శనివారం కాళహస్తి శివ శంకర్ అనే వ్యక్తి కనిగిరి పట్టణంలోని గొడ్డుచావిడి వద్ద బంగారపు వస్తువులు అమ్మడానికి వచ్చాడని సమాచారం మేరకు అతనిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఒక బంగారు నల్లపూసల తాడు, రెండు బంగారపు ఉంగరాలు, ఒక బంగారు చెవి కమ్మ, రెండు జతల వెండి పట్టీలను సీజ్ చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిని కనిగిరి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు. అదే విధంగా పరారీలో ఉన్న ముగ్గురిని, మిగిలిన ఆభరణాలను అతి త్వరలో పట్టుకుని రికవరీ చేసి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కేసులో ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పిసిపల్లి ఎస్ఐ జి కోటయ్య, కానిస్టేబుల్ భాస్కర్, హోంగార్డు శ్రీనులను డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ అభినందించారు.

# మా భూములకు రక్షణ కల్పించండి

# ప్రైవేటు భూములను సైతం కబ్జా చేస్తున్నారు

- భూములలోకి వెళితే దౌర్జన్యం చేస్తున్నారు
- అధికారులకు చెప్పిన ఫలితం దక్కటం లేదు - బాధితుల ఆవేదన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)
తమ చెమట కష్టంతో కొనుగోలు చేసిన భూములకు రక్షణ కల్పించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు మండల పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామ సర్వేనెంబర్ 186/1లోని ప్లాట్ల కొనుగోలు దారులు శనివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 186/1 పరమేశ్వరి ఎంటర్ప్రైజెస్ వారు వేసిన వెంచర్లో 1986లో ప్లాట్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2019లో కొందరు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించారన్నారు. తాము అడ్డుకున్నప్పటికీ తమ వద్ద డీకే పట్టాలు ఉన్నాయని చెప్తూ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో పూర్తిస్థాయిలో ఆక్రమించి, తమని భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. పలుసార్లు అధికారులను కలిసిన అది ప్రైవేటు విషయమని మీరే తేల్చుకోమని చెప్తున్నారు తప్ప ఎవరు న్యాయం చేయలేదు. చివరకు సిట్ ను ఆశ్రయించగా వారి దగ్గర ఉన్న డీకే పట్టాలు దొంగ వని తెలుస్తూ, అవి ప్రైవేటు స్థలాలని నిర్ధారించారు అ న్నారు. దొంగ డీకే పట్టాలు సృష్టించినందుకు గాను జైలు శిక్ష కూడా వేశారన్నారు. జైలు నుండి బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కూడా మమ్మల్ని స్థలాలలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతి లేని స్థితిలో తామే దౌర్జన్యంగా ఇళ్లను కూల్చినట్టు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా స్థలాలు మాకు ఇప్పించి, కబ్జాదారుల నుండి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బాధితులు సయ్యద్ అల్లాబక్షు, శ్రీహరి, కొమ్మినేని రాఘవులు, దేవిశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, జి హరిబాబు, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

## ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సమర్థంగా వినియోగిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రంగానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సూచించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. శనివారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి కేంద్ర పథకాల అమలులో పురోగతిని ఆయన సమీక్షించారు. డ్వామా, డి.ఆర్.డి.ఏ, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ, విద్యుత్, పరిశ్రమలు, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్, చేనేత – జౌళి, మత్స్య, ఐ సి డి ఎస్, విద్యాశాఖల ద్వారా అమలు అవుతున్న పథకాలకు కేటాయించిన నిధులు, వాటిని ఖర్చు చేస్తున్న విధానంపై ఆయన ఆరా తీశారు. జాతీయ రహదాల ప్రాధికార సంస్థ, రైల్వే, బిఎస్ఎన్ఎల్ ప్రాజెక్టుల అమలులో జరుగుతున్న అడ్డంకుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. వాటికి సంబంధించిన బిల్లులను కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఎంపీ స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా యంత్రాంగం తన దృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని ఆయన చెప్పారు. కాగా ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన ప్రాజెక్టుల్లో పురోగతిని, గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను సంబంధిత అధికారులు ఈ సమావేశంలో వివరించారు.






జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లే క్రమంలో అధికార యంత్రానికి ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో వెన్నుదన్నుగా ఉంటారని ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేశారు. తమ ప్రాంతంలోని సమస్యలను పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు కూడా ప్రస్తావించారు. మేయర్ మాట్లాడుతూ డికెటి భూములు కొనుగోలు చేసిన వారికి కూడా ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంగోలు నగరంలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్, విద్యాశాఖపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఇళ్ల మంజూరులో, జాతీయ రహదారులు, రైల్వే, ఇతర కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు భూసేకరణలో పురోగతి ఉండేలా చూస్తానన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, దిశా కమిటీ గౌరవ సభ్యులు కొర్రపాటి శ్రీనివాసరావు, ముదావత్ సూర్య నాయక్, బద్దిపూడి మార్క్, దొడ్డా పార్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తాటిపర్తికి శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 7)

యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థి విభాగ అధ్యక్షుడు కొర్రపోలు చక్రపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వారి సతీమణి భాగ్యసీమ చౌదరి లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు కొర్రపోలు చక్రపాల్, నియోజకవర్గ విద్యార్థులు, అభిమానులు పాల్గొన్నారు.

# భజనతో కాదు బాధ్యతతోనే పరిష్కారం

## ఉద్యోగుల బకాయిల పై ప్రభుత్వానికి వినతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 7)

ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లకు హక్కుగా ఇప్పటికే మంజూరైన ఆర్థిక ప్రయోజనాలు దాదాపు రూ.35 వేల కోట్లకు చేరాయని, ఇంకా వేతన సవరణ (పీఆర్సీ), నాలుగు విడతల డి.ఎ, సరెండర్ లీవులు వంటి ప్రయోజనాలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రకాశం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పేర్కొంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పరిష్కారంగా "బాకీకి భూమి" ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచామని, అయితే ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన అధికారిక స్పందన రాకపోవడంతో ఉద్యోగ వర్గాల్లో తీవ్ర ఆవేదన, అయోమయం నెలకొందని సంఘం తెలిపింది. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో, 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 14న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఉద్యోగులకు మంజూరై పెండింగ్‌లో ఉన్న బకాయిలు, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, నాలుగు విడతల డి.ఎ., మధ్యంతర భృతి తదితర అంశాలకు నిర్దిష్ట కేటాయింపులు చూపాలి లేదా ప్రత్యామ్నాయ పరిష్కారంపై ప్రభుత్వ విధానాన్ని బడ్జెట్ ద్వారా వెల్లడించాలి అని సంఘం డిమాండ్ చేసింది.ఈ మేరకు శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి కనిగిరి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మంద్రు రమేష్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జివి సుబ్రహ్మణ్యం, కోశాధికారి పి శ్రీనివాసులు, సహాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, డి రాజశేఖర్, పి గోపినాధ్, జాయింట్ సెక్రటరీ ఎస్కె మస్తాన్ వలి, సంఘసభ్యులు పాల్గొన్నారు.

# చేప ముల్లుతో ప్రమాదకర స్థితిలో ఉన్న మహిళకు కిమ్స్‌లో విజయవంతంగా శస్త్ర చికిత్స




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

నోటిలో చేప ముల్లు గుచ్చు కోవడంతో ప్రమాదకరమైన స్థితికీ చేరుకున్న మహిళకు కిమ్స్ వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. కిమ్స్ హాస్పిటల్ ఆవరణములో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ 65 సంవత్సరాల వయసు ఉన్న మహిళ చేప ముళ్ళు మింగి శ్వాస తీసుకోవడంలో, ఆహారం మింగటంలో ఇబ్బంది పడుతూ, తీవ్రమైన గొంతు వాపు, ఇన్ఫెక్షన్తో కిమ్స్ కు హుటాహుటిన తరలించినట్లు కిమ్స్ వైద్యులు పేర్కొన్నారు. ఆమెకు వైద్య పరీక్షలు సబ్ మెంటల్ , సబ్ మ్యాండి బ్యులర్ ప్రాంతంలో వాపు ,గట్టితనం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సీఈ సిటీ స్కాన్‌లో నాలుక అడుగు భాగంలోని లోతైన కండరాల్లో చేప ముల్లు అబ్సస్ ఏర్పడినట్లు గుర్తించామన్నారు. వెంటనే వైద్య బృందం నెక్ ఎక్స్ప్లోరేషన్ శస్త్ర చికిత్స ద్వారా అబ్సస్ డ్రైన్ చేసి చేప ముల్లును విజయవంతంగా తొలగించడం జరిగిందన్నారు. రోగిని పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేయటం జరిగిందన్నారు. శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ కార్తీక్ కొనగళ్ల, అనిస్తీషియా విభాగం సిబ్బందిని హాస్పిటల్ యాజమాన్యం అభినందించారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి



## జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 7)

మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించేందుకు అధికారులుచర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై త్రిపురాంత కం స్వామివారి ఆలయ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణ కు సంబంధించి అన్ని శాఖల మధ్య సమన్వ యం చేసుకోవడం ప్రోటోకాల్ నిర్వ హించడం తప్పనిసరి చేయాలన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ ఆలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విధుల ను పకడ్బందీగా పర్య వేక్షించాలన్నారు.ఉత్సవాలుకు వచ్చే భక్తులు గుంపుల చేరకుండా నియంత్రణ, తక్షణ నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన సమాచారం అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా వీఆర్వో లు, పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఫీల్డ్‌లో అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ చార్ట్ తయారు చేసుకోవాలన్నారు. రద్దీ ప్రాంతాలు ప్రమాదకర ప్రదేశాలను ముందుగానే గుర్తించి ఇతర శాఖలకు తెలియజేయాలని కోరారు. ఈ ఉత్సవాలకు యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఇతర మండలాల తాసిల్దార్ కార్యాలయ సిబ్బందిని కూడా బృందాలుగా ఏర్పాటు చేసి విధులు కేటాయించాలని తెలిపారు. కొండ మీదకు దిగే వాహనాల ఎగ్జిట్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఎస్పి కెనాల్ సెంటర్లో ప్రమాదాలు జరగ కుండా రోడ్డుకు ఇరువైపులా కిలో మీటర్ మేర బారికేడ్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. వచ్చిన భక్తులకు భోజనం, తాగునీటి వసతి షామీయాలను ఏర్పాటు చేయాల్సిన అంశాల పై వారికి సూచనలు చేశారు. ఈ నెల 13 నుంచి 19 వరకు బ్రహ్మోత్సవాలను అందరు సహకారంతో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చారి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, మార్కాపురం డిఎస్పి నాగరాజు, ఇతర రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, విద్యశాఖ, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు బాపట్ల సేవా సేతు భరోసా





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు బాపట్ల సేవా సేతు భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రేపల్లెలోని బిసి బాలికల కళాశాల వసతి గృహానికి కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ విరాళంగా ఇచ్చిన 10ర్యాక్ లు, 10 ఫ్యాన్ లను కలెక్టర్ పరిశీలించారు. వాటిని కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారికి శనివారం అందజేశారు. బాపట్ల సేవా సేతు ద్వారా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. రెవిన్యూలో ఉప తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన దేవిశెట్టి మస్తానయ్య జ్ఞాపకార్థం ఆయన తనయుడు కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ తన విరాళాలను విద్యార్థినీలకు వినియోగించడం అభినందనీయమన్నారు. రేపల్లె లోని బిసి బాలికల కళాశాల వసతి గృహంలోని విద్యార్థినీల కొరకు రూ.50 వేలు విలువచేసే సామగ్రి ఇవ్వడం సంతోషదాయకమన్నారు. వాటికి సంబంధించిన బిల్లులను అందజేశారు. ప్రజలు చాలామంది తమ దాతృత్వాన్ని విరాళాల ద్వారా చాటుకుంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# 12వ పిఆర్సికై పోస్ట్ కార్డుల ఉద్యమం

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 7)

12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని, 29% మధ్యంతర భృతి ప్రకటించాలని, 2003 టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ రద్దు చేయ్యలని కోరుతూ యుటిఎఫ్ చిన్నగంజాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల ఉద్యమం ద్వారా తమ డిమాండ్లను తెలియజేయడం జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర అడిట్ కమిటీ సిద్ధం పాపారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయల న్యాయపరమైన కోరికలను పరిష్కారానికి చోరవ చూపకపోతే ఫిబ్రవరి 17న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమనికి ఉపాధ్యాయలు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ పాపారావు, కె రామారావు, ఎస్ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పెట్టుబడులతో స్వర్ణ బాపట్ల

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 7)**
పెట్టుబడులతో "స్వర్ణ బాపట్లగా" జిల్లా రూపుదిద్దుకోనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పర్యాటక, సేవా, వైద్య రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పెట్టుబడిదారులతో శనివారం ఆయన స్థానిక కలెక్టరేట్లో హైబ్రిడ్ మోడ్‌లో సమావేశం నిర్వహించారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న బాపట్లలో మీ పెట్టుబడులు పెట్టండి, చట్టబద్ధంగా అన్ని వనరులు మేము కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. దీంతో వేలాది మందికి ఉపాధి లభిస్తుంది, మీకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. మీ పరిశ్రమలు, యూనిట్ల స్థాపనకు డిపిఆర్ సిద్ధం చేసి ఇవ్వండి అవసరమైన అనుమతులు, భూమి కేటాయిస్తామన్నారు. నిబంధనలు అనుసరించి ఉత్పత్తి రంగాలు, సేవా రంగాలు, వైద్య రంగాలకు అనుబంధంగా ఏ పరిశ్రమలైన నిర్మించుకోవచ్చన్నారు. పరిశ్రమల స్థాపనకు 24 అంశాలతో నూతన విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. తీర ప్రాంతం అభివృద్ధిలో భాగంగా ఈపురుపాలెం జాతీయ రహదారి నుంచి పాండురంగాపురం వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి రూ.500 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. సాంకేతిక కారణాలవల్ల పనులు నిలిచాయని, త్వరలో పనులు మొదలవుతాయన్నారు. వీటికి అనుబంధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. జిల్లాలోని బీచ్ ల వద్ద భారీ స్థాయిలో కొబ్బరి మొక్కలు నాటించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. బాపట్లలో రూ.4,555 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు 20 మంది పెట్టుబడిదారులు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. వారిని నాలుగు క్యాటగిరీలుగా విభజించామన్నారు. ఆర్-1 క్యాటగిరిలో 300 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఒకరు రూ.50 కోట్లు పెట్టుబడితో ముందుకు వచ్చారన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు లభించాయన్నారు. ఆర్-2 క్యాటగిరిలో ఐదుగురు పెట్టుబడిదారుల రాగా 3,885 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఆ పెట్టుబడుదారులు రూ.3,315 కోట్లతో





వివిధ రంగాల ప్రాజెక్టులు స్థాపించి అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చారన్నారు. వీరి ప్రాజెక్టుల డిపిఆర్ సిద్ధమైందని నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆర్-3 క్యాటగిరిలో 1,950 మందికి ఉపాధి కల్పించేలా రూ.690 కోట్లతో పెట్టుబడులతో ముందుకు వచ్చారన్నారు. భూమి లేకపోవడం వల్ల నిలిచాయన్నారు. ఆర్-4 క్యాటగిరిలో 780 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో రూ.500 కోట్ల పెట్టుబడులతో వచ్చారన్నారు. ప్రణాళిక సిద్ధం చేసుకుని అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉందన్నారు. పెట్టుబడుదారులకు బాపట్ల జిల్లా వేదిక కానుందని, అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీయనుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ వై రామకృష్ణ, జిల్లా పర్యాటకశాఖ అధికారి అలి అస్గర్, ఏపీఐఐసి డిప్యూటీ జనరల్ మేనేజర్ మణికుమారి, అనుబంధ శాఖల అధికారులు, వివిధ రంగాల పెట్టుబడిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే స్పెషల్ గ్రీవెన్స్ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

## ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించిన 74 మంది అర్జీదారులు







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 7)**
ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం చేసేందుకే స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించినట్లు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో "స్పెషల్ గ్రీవెన్స్ డే" నిర్వహించారు. ఈ స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మార్కాపురం పట్టణ, మండలాల ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా 74 మంది అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా పలు అర్జీలను పరిష్కరించాలని అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలను పరిష్కరించారు. కొన్ని అర్జీలకు అధికారులకు నిర్ణీత గడువు లోగ పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలకు మేరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ఎటువంటి సమస్య వచ్చినా ప్రజా దర్బార్‌కు విచ్చేసి అర్జీలు సమర్పించి పరిష్కారం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రజాదర్బార్ లో తహశీల్దార్ చిరంజీవి, పలు శాఖల అధికారులు, అర్జీదారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 7)**
ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి విధుల్లో చేరనున్న మీరంతా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చూడాల్సిన బాధ్యత మీ పై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం రాత్రి స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతను ఘనంగా సన్మానించారు. సన్మాన సభకు కార్యక్రమ నిర్వహకులు, రియల్టర్ కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి వారి కళ్ళలో ఆనందం చూపిన మీరు ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. కనిగిరి ప్రాంతం నుండి 22 మంది గ్రూప్ 2 పోస్టులు సాధించడం కనిగిరి ప్రాంతానికే గర్వకారణమన్నారు. వలసల ప్రాంతంగా పేరున్న కనిగిరి నుండి ఇంత మంది గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించడం శుభపరిణామమన్నారు. డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ గ్రూపు 2 లో విజయం సాధించిన మీరు సివిల్స్ లో కూడా సత్తా చాటే శక్తి సామర్థ్యాలు మీకున్నాయన్నారు. కనిగిరి ప్రాంతంలో ఇంత మంది గ్రూప్ 2 పోస్టులు సాధించడం కనిగిరికే గర్వకారణమన్నారు. ఎస్ఎల్ఎన్ యాక్టివ్ హెూంస్ ఎండి కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఈ అభినందన సభ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతలో మరింత పట్టుదల పెరిగి ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఈఓలు డి రామిరెడ్డి, జి సంజీవి, ఆర్ శ్రీనివాసరావు, గ్రూప్ 2 పోస్టులు సాధించిన వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రూ.1 కోటి తో పాకల బీచ్‌లో పార్కు ఏర్పాటు

## రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 7)**



కోటి రూపాయలతో పాకాల బీచ్‌లో పార్కు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి చెప్పారు. శనివారం సింగరాయకొండ మండలంలోని పాకాల గ్రామంలో మత్స్యకారుల కి వలలు, యంత్ర పరికరాలు మారిటైమ్ బోర్డు చైర్మెన్ శ్రీ దామచర్ల సత్య గారితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్య కారులకు వేట నిషేధ సమయంలో 20 వేల రూపాయలు భృతి అందిస్తున్నామన్నారు. మత్స్య కారులకు వలలు,యంత్రాలు సబ్సిడీకి ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. మత్స్య కార్మికులకి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం సబ్సిడీ ని తగ్గించిందని మరల నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సబ్సిడీ పెంచేలా చేస్తానని ఆయన చెప్పారు. లబ్ధిదారులకు బోటు, మోటర్, నెట్ యూనిట్లు మొత్తం 21 లక్ష 19 వేల రూపాయలు వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గత మన ప్రభుత్వం లో బోట్స్ రిపేర్, బోటు నష్టాలకు కూడా మనం డబ్బులు ఇచ్చాం తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందనీ మరల తిరిగి మన వచ్చాక ఇస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు మన ప్రభుత్వం రేషన్, నిత్యవసర వస్తువులు అందించిందని, ఈ మధ్య వచ్చిన మొంథా తుపాను సమయంలో మత్స్యకారులకు సరుకులు అందించామన్నారు. పాకాల బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా అబివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తేదీలలో పాకాల బీచ్ లో అంగరంగ వైభవంగా బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్స్య కారులకు అన్ని వేళల అండగా ఉన్న ప్రభుత్వం మనదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఎడ్ల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 7)**
వైభవంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఆలయ కార్యనిర్వహకులు ఏర్పాటు చేసిన ఎడ్ల ప్రదర్శన పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు మన ప్రాంతానికి గర్వకారణమని, పశుపోషకులు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





